ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -256 పేజీలు - 10 వెల - 03/- సోమవారం 29 డిసెంబర్ 2025

# సుపరిపాలనంటే రామరాజ్యమే

- అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై ప్రశంసలు
- 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్ కూడా కీలకమన్న చంద్రబాబు






అయోధ్య **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలో పర్యటించారు. శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించి, బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్‌మార్క్ అని అన్నారు. మంచి పరిపాలనను ఎప్పుడూ రామరాజ్యంతోనే పోలుస్తామని పేర్కొన్నారు.
అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, అయోధ్యలో నిర్మించిన రామమందిరం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్ల వివాదాల అనంతరం ఆలయం నిర్మితం కావడంతో దేశ ప్రజల కల సాకారమైందన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు, ఉత్తరప్రదేశ్‌లో మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ఆయన అభినందించారుమిగతా 2లో...

# సముద్ర గర్భంలో సాహస యాత్ర


- ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ సబ్ మెరైన్ లో ద్రౌపది ముర్ము
- కర్ణాటకలోని కార్వార్ నేవల్ బేస్ నుంచి ఈ యాత్ర
- కలాం తర్వాత జలాంతర్గామిలో పర్యటించిన రెండో రాష్ట్రపతిగా రికార్డు

న్యూఢిల్లీ: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)** భారత త్రివిధ దళాల సర్వోన్నత అధిపతి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం కర్ణాటకలోని కార్వార్ నేవల్ బేస్ నుంచి భారత నావికాదళానికి చెందిన స్వదేశీ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాగ్‌షీర్‌లో ఆమె ప్రయాణించారు. సముద్ర గర్భంలోకి వెళ్లి సబ్ మెరైన్ పనితీరును, భారత నావికాదళ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ అరుదైన ఘనత సాధించిన రెండో భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము రికార్డు సృష్టించారు. మిగతా 2లో...



## జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

- ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్
- దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్
- టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు


2లో.

# యువశక్తే మన బలం

## 129వ మన్ కీ బాత్లో ప్రధాని మోదీ

- దేశ భద్రతలో రాజీ పడబోం
- స్వదేశీ ఉత్పత్తులపై పెరిగిన ఆసక్తి
- అగ్రకల్చర్, ఫిట్నెస్ అంశాల్లో ఆవిష్కరణలు
- నూతన సంకల్పంతో 2026లోకి వెళ్తున్నాం

న్యూఢిల్లీ, **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. 'ఆపరే షన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని పేర్కొన్నారు. మన్ కీ బాత్ 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. మిగతా 2లో...



## బీఆర్ఎస్ లో ఉత్సాహం


- అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్
- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం రచించాలని పార్టీ నేతలకు సూచన


2లో.

## హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

బంగ్లాదేశ్ ప్రచారాన్ని ఖండించిన బీఎస్ఎఫ్

బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్య కేసులో నిందితులు భారత్‌లో ఉన్నారన్న ఆరోపణలు


2లో.

# అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండండి

## శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై ఆదివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖకు చెందిన అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు, మిగతా 2లో...



## ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు

- 2010 బ్యాచ్ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదా
- కార్మిక శాఖ కమిషనర్‌గా గంధం చంద్రుడుకు కొత్త బాధ్యతలు
- జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానున్న ఉత్తర్వులు





**అమరావతి డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పించింది. 2010 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారులకు ప్రభుత్వ కార్యదర్శి హోదాకు సమానమైన సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14) ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జీవో జారీ చేశారు. ఈ పదోన్నతులు 2026 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.
ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పదోన్నతి పొందిన వారిలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా,మిగతా 2లో...

# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

- తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ
- 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ
- ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్
- తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక


2లో.

# సముద్ర గర్భంలో సాహస యాత్ర

(మొదటి పేజీ తరువాయి)
గతంలో 2006లో దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జలాంతర్గామిలో ప్రయాణించారు.
ఆదివారం ఉదయం కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకున్న రాష్ట్రపతికి, నౌకాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి స్వాగతం పలికారు. అనంతరం ఆమె నావికాదళ యూనిఫాం ధరించి సబ్ మెరైన్‌లోకి ప్రవేశించారు. యాత్ర సందర్భంగా అధికారులు జలాంతర్గామి యొక్క సాంకేతిక నైపుణ్యం, నిఘా వ్యవస్థ, పోరాట సామర్థ్యాలను ఆమెకు వివరించారు. సిబ్బందితో మాట్లాడిన రాష్ట్రపతి, వారి అంకితభావం, నిబద్ధతను ప్రశంసించారు.'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో దేశీయంగా నిర్మించిన ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఆరవ, చివరి సబ్ మెరైన్ ఐఎన్ఎస్ వాగ్‌షీర్. అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీతో, ప్రపంచంలోనే అత్యంత నిశ్శబ్దంగా పనిచేసే డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గాములలో ఇది ఒకటి. శత్రు నౌకలను, జలాంతర్గాములను నాశనం చేయగల టార్పెడోలు, క్షిపణులతో ఇది సన్నద్ధమై ఉంది.ఈ యాత్ర అనంతరం రాష్ట్రపతి కార్యాలయం ఒక



ప్రకటన విడుదల చేసింది. "ఐఎన్ఎస్ వాగ్‌షీర్ భారత నావికాదళ వృత్తి నైపుణ్యానికి, పోరాట సంసిద్ధతకు, జాతీయ భద్రత పట్ల వారి నిబద్ధతకు నిలువుటద్దం" అని రాష్ట్రపతి కొనియాడారు. ఇప్పటికే సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాల్లో ప్రయాణించిన మూర్ము, ఇప్పుడు సబ్ మెరైన్‌లో యాత్ర పూర్తిచేసి సాయుధ దళాల మనోధైర్యాన్ని మరింత పెంచారు. ఈ పర్యటన హిందూ మహాసముద్రంలో భారత వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.



# జనవరి 3న కొండగట్టు అంజన్న ఆలయానికి పవన్ కల్యాణ్

**ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్**

**దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్**

**టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు**

**అమరావతి డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో సందర్శించనున్నారు. 2026 జనవరి 3వ తేదీ శనివారం ఆయన కొండగట్టును సందర్శించనుండటంతో ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాల్లో పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న భారీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ప్రధానంగా హనుమాన్ దీక్షలు చేపట్టే వేలాది మంది భక్తులకు ఉపయోగపడే విధంగా దీక్షా విరమణ మండపం, ఆధునిక వసతులతో కూడిన సత్రం నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నారు.ఈ అభివృద్ధి పనులను టీటీడీ బోర్డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షా విరమణ చేసేలా విశాలమైన మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 96 గదులతో కూడిన భారీ సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు కొండగట్టు ఆలయ చరిత్రలో భక్తుల సౌకర్యాల పరంగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి.
పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయాల ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో పవన్ కల్యాణ్ కు భక్తులు సమస్యలు విన్నవించారు. ఆ నేపథ్యంలో టీటీడీ నిధుల ద్వారా ఇక్కడ సౌకర్యాల ఏర్పాటునకు హామీ ఇచ్చారు. టీటీడీ ద్వారా పవన్ నిధులు మంజూరు చేయించారు. ఇప్పుడు ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో, టీటీడీ భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఆయన హాజరవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.పవన్ కల్యాణ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, జనసేన కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

# యువశక్తే మన బలం

(మొదటి పేజీ తరువాయి)
ఈ ఏడాది ప్రారంభంలో మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తేభారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రిక ల్చర్, ఫిట్నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

**నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...**
ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరసాపురం లేస్ క్రాఫ్ట్ (కుట్లు అల్లికల కళ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆదివారం ప్రసారమైన తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ కళ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని ప్రశంసలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "నరసాపురం లేస్ కళను ప్రశంసించినందుకు ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు. తరతరాలుగా కుటుంబాలు, సంఘాలు కాపాడుకుంటున్న అనేక సంప్రదాయ కళలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. నరసాపురంలో పుట్టిన క్రోచెట్ లేస్ తయారీ అటువంటి అద్భుతమైన కళారూపం" అని పేర్కొన్నారు.
ఈ కళను కాపాడటమే కాకుండా, ప్రపంచానికి పరిచయం చేస్తున్న మహిళల నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కళకు, కళాకారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.
అంతకుముందు తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సంప్రదాయ కళలు సమాజానికి సాధికారత కల్పించడంతో పాటు ఆర్థిక ప్రగతికి ముఖ్యమైన సాధనంగా నిలుస్తాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. తరతరాలుగా ఈ కళ మహిళల చేతుల్లోనే భద్రంగా ఉంది" అని కొనియాడారు.

ఈ కళను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ కలిసి పనిచేస్తున్నాయని, కళాకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాయని ప్రధాని వివరించారు. నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ కూడా లభించిందని గుర్తుచేశారు. దీని ద్వారా 500కు పైగా ఉత్పత్తులు తయారవుతున్నాయని, 250 గ్రామాల్లో దాదాపు లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

## బంగ్లాదేశ్ ప్రచారాన్ని ఖండించిన బీఎస్ఎఫ్

**బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్య కేసులో నిందితులు భారత్‌లో ఉన్నారన్న ఆరోపణలు**

**ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన బీఎస్ఎఫ్, మేఘాలయ పోలీసులు**

**సరిహద్దు దాటి ఎవరూ దేశంలోకి ప్రవేశించలేదని స్పష్టం చేసిన బీఎస్ఎఫ్**

**నిందితులు రాష్ట్రంలోకి రాలేదు, ఎవరినీ అరెస్టు చేయలేదన్న మేఘాలయ పోలీసులు**

**భారత్‌పై తప్పుడు ప్రచారం జరుగుతోందన్న భద్రతా బలగాలు**

న్యూఢిల్లీ, **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
బంగ్లాదేశ్‌లో సంచలనం సృష్టించిన విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య కేసులో ప్రధాన నిందితులు భారత్‌కు పారిపోయారంటూ వస్తున్న ఆరోపణలను భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), మేఘాలయ పోలీసు విభాగం తీవ్రంగా ఖండించాయి. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు చేసిన ఈ ప్రకటనలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశాయి.ఈ





విషయంపై బీఎస్ఎఫ్ (మేఘాలయ ఫ్రంటియర్) అధికారులు స్పందిస్తూ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి నిందితులు భారత్‌లోకి ప్రవేశించినట్లు తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. సరిహద్దుల్లో తమ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే పొరుగు దేశం ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తోందని వారు మండిపడ్డారు.
అదేవిధంగా, బంగ్లాదేశ్ పోలీసులు, అక్కడి మీడియా చేస్తున్న ప్రచారంలో నిజం లేదని మేఘాలయ పోలీసులు కూడా తేల్చిచెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న నిందితులు ఫైసల్ కరీం మసూద్, ఆలంగీర్ షేక్‌లు తమ రాష్ట్రంలోకి ప్రవేశించలేదని, ఈ వ్యవహారంలో తాము ఎవరినీ అరెస్టు చేయలేదని వివరించారు. భారత్‌లో గందరగోళం సృష్టించేందుకు బంగ్లాదేశ్ మీడియా ఉద్దేశపూర్వకంగా కల్పిత కథనాలను ప్రచారం చేస్తోందని ఆరోపించారు.
కాగా, హాదీ హత్య కేసు నిందితులు భారత్‌కు పారిపోయారని, వారికి సహకరించిన కొందరు భారతీయులను మేఘాలయ పోలీసులు అరెస్టు చేశారని ఢాకా పోలీసులు ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను భారత అధికారులు ముక్తకంఠంతో ఖండించారు.

# సుపరిపాలనంటే రామరాజ్యమే

(మొదటి పేజీ తరువాయి)
దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం ఒక మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. సాంకేతికంగా దూసుకెళుతున్న భారత్‌ను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.తన పర్యటన అనంతరం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "శ్రీరాముడు పాటించిన విలువలు కాలాతీతమైనవి, సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది" అని తన పోస్టులో పేర్కొన్నారు.

# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు.కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు, దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్ స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ 'సేల్ ఆఫర్' చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ డెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# ఏపీలో ఐదుగురు సీనియర్ ఐఏఎస్‌లకు పదోన్నతులు

(మొదటి పేజీ తరువాయి)
ఆమ్రపాలి కాట, జె. నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పరిపాలనలో భాగంగా చేపట్టే సాధారణ ప్రక్రియలోనే ఈ పదోన్నతులు కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది.పదోన్నతి పొందినప్పటికీ కొందరు అధికారులు తమ పాత పోస్టుల్లోనే కొనసాగనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా చదలవాడ నాగరాణి, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ వీసీ, ఎండీగా ఆమ్రపాలి కాట తమ ప్రస్తుత బాధ్యతల్లోనే కొనసాగుతారు. డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పదవిని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌గా పునర్‌వ్యవస్థీకరించారు.గంధం చంద్రుడుకు కార్మిక శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం కొత్త బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఆ పోస్టులో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎం.వి. శేషగిరి బాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. జె. నివాస్‌కు సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించగా, ఆయనకు కేటాయించే పోస్టింగ్‌పై త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. అవసరమైన చోట పోస్టుల అప్‌గ్రేడేషన్, కేడర్ సమానత్వం కోసం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తామని సీఎస్ విజయానంద్ తెలిపారు.

# అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)
తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిర్ణయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు ఇలా అన్ని వివరాలు తీసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.


# బీఆర్ఎస్ లో ఉత్సాహం

## అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు.నేటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, అసెంబ్లీ సమావేశాల కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతేస్థాయిలో బదులిచ్చారు. ఈ మాటల యుద్ధం తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఇవి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చలు, ఆరోపణలతో సభ దద్దరిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ం

# 31 నుంచి యుజిసి నెట్ పరీక్షలు

హైదరాబాద్: **డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)**



యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ డిసెంబర్ 2025(యుజిసి నెట్) పరీక్షలు బుధవారం(డిసెంబర్ 31) నుంచి ప్రారంభం కానున్నాయి. జనవరి 7 వరకు రోజుకు రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో యుజిసి నెట్ పరీక్ష జరుగనున్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) మొత్తం 85 సబ్జెక్టులకు యుజిసి నెట్ నిర్వహించనున్నది. గత అక్టోబర్ 7 నుంచి నవంబర్ 7 వరకు ఆన్‌లైన్‌లో యుజిసి నెట్ దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షను ఏటా రెండు సార్లు నిర్వహిస్తుంటారు. యుజిసి నెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలు... 100 మార్కులు, పేపర్-2లో 100 ప్రశ్నలు... 200 మార్కులు కేటాయిస్తారు. పరీక్షకు 3 గంటల వ్యవధి ఉంటుంది. లాంగ్వేజెస్ మినహా ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో ఉంటుంది.

# టిడిపి కార్యకర్త గుండె పోటు తో మృతి

**--10వేలు ఆర్థిక సహాయం చేసిన తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్**





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 28,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరు పట్టణ న్యూ ఎస్సీ కాలనీ నందు గత రాత్రి శనివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన యం. హమాలి రాజు తక్షణమే సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి ,కర్నూలు టిడిపి ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మట్టి ఖర్చులకు గాను 10.000 రూపాయలు అందజేయడం జరిగింది. కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గట్టు అల్తాఫ్, కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరి కోట సాలెము పార్టీ నాయకులు ఆదేశాల మేరకు కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆర్థిక సాయం జరిగిందన్నారు. తెదేపా పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ స్టోర్ చైర్మన్ గట్టు అల్తాఫ్ కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము మరియు టిడిపి యువత కళ్యాణ్ ఎస్ విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు

# భాస్కర్ల చంద్రశేఖర్కు సన్మానం



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 28,(రిపబ్లిక్ న్యూస్):**ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి సహకారముతో తెలుగుదేశం కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న భాస్కర్ల చంద్రశేఖర్ ని శాలువా పూలమాలలతో సత్కరించడం జరిగింది ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కి నారా లోకేష్ బాబు కి కూటమి ప్రభుత్వానికి మా ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కదిరికోట షాలేము కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ మరియు టిడిపి కార్యకర్తలు మారెప్ప సురేష్ చిన్న వెంకటేశు తదితరులు ఉన్నారు.

# మహానందీశ్వర సన్నిధిలో తెలంగాణ సమాచార కమిషనర్ పూజలు

**- మహానందిలో సండే సందడి- ప్రముఖుల పూజలు**





**మహానంది, డిసెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్)**

మహానందిలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వారు శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం వారికి స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే పూజలు:మహానందిలో ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ పూజలు చేశారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆయన శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు గావించారు. దర్శనం అనంతరం వారికి స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.మహానందిలో భక్తుల రద్దీ:మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల సందడి కనిపించింది. పలు ప్రాంతాల భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం స్థానిక కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవారికి నిత్య కళ్యాణం నిర్వహించారు. ఉదయం, సాయంత్రం స్వామి, అమ్మవారికి మహా మంగళ హారతుల సేవలు జరగగా ఆర్జిత సేవా టికెట్ల ద్వారా భక్తులు దర్శించుకున్నారు. స్థానిక యాగశాలలో రాత్రి శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారికి ఏకాంత సేవ పూజలు చేశారు. వేదపండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు



# పేద రోగులకు సీఎం చంద్రబాబు భరోసా

**రూ.40 లక్షలకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 47 మందికి పంపిణీ ఎంపీ డా. బైరెడ్డి శబరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 28)**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పేద రోగులు ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.ఆదివారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 47 మంది బాధితులకు సుమారు రూ.40 లక్షలకు పైగా విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నేరుగా బాధితులకే అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "మనసున్న మా రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పేదలు ఆసుపత్రుల్లో వైద్యం తీసుకుంటూ ఆర్థిక భరోసా కోసం తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, వారి పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే సహాయ నిధులు విడుదల చేసి 'మీకు నేనున్నాను' అనే భరోసా కల్పించారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఋణం తీర్చుకోలేనిది అని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన ముఖ్యులు నంద్యాల పార్లమెంట్ పరిధిలోని మిడ్తూరు, గడివేముల, రుద్రవరం, నంద్యాల, డోన్, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, పాణ్యం, బండి ఆత్మకూరు, ఓర్వకల్లు, దొర్నిపాడు, వెలుగోడు, అవుకు తదితర మండలాలకు చెందిన బాధితులకు రూ.15,000 నుంచి రూ.9,02,645 వరకు ఆర్థిక సహాయం అందజేయబడింది.కృతజ్ఞతలు తెలిపిన బాధితులుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, అలాగే తమకు నేరుగా సహాయం అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్‌తో పోలీసు సిబ్బందిలో నూతనోత్సాహం

**కర్నూలులో సివిల్ఎపిఎస్పీ పోలీసు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కమాండెంట్ దీపికా పాటిల్**









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 28)**

కర్నూలు జిల్లా పోలీసు సిబ్బందిలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు.ఆదివారం కర్నూలులోని ఎపిఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో సివిల్, ఏఆర్ మరియు ఎపిఎస్పీ పోలీసు సిబ్బందితో కూడిన జట్ల మధ్య ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపిఎస్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు స్వయంగా క్రికెట్ ఆడి సిబ్బందిని ఉత్సాహపరిచారు.ఈ మ్యాచ్‌లో జిల్లా సివిల్, ఏఆర్ పోలీసు జట్టుకు జిల్లా ఎస్పీ కెప్టెన్‌గా వ్యవహరించగా, ఎపిఎస్పీ పోలీసు జట్టుకు కమాండెంట్ దీపికా పాటిల్ ఐపిఎస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య జరిగిన పోటీలో ఎపిఎస్పీ 2వ బెటాలియన్ పోలీసు జట్టు విజేతగా నిలవగా, కర్నూలు జిల్లా పోలీసు జట్టు రన్నర్‌గా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి క్రీడలు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక నూతనోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. గెలుపుఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపిఎస్ మాట్లాడుతూ, సంవత్సరమంతా బందోబస్తు విధుల్లో ఉండే పోలీసుల ఒత్తిడిని తగ్గించి, శారీరక ధృడత్వాన్ని పెంపొందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు ఎస్.ఎం. భాషా, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సివిల్, ఏఆర్, ఎపిఎస్పీ, ఎస్‌డీఆర్‌ఎఫ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాములపాడులో ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.













**పాములపాడు డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్:-**

మండల కేంద్రమైన పాములపాడులో కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజవర్గ ఇన్చార్జ్ తేనే.నాగరాజు, మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ ల ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరు వేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తేనె నాగరాజు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు- డి.స్వామన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, తదితర నాయకులు మాట్లాడుతూ 1885 వ సంవత్సరం, డిసెంబర్-28 వ తేదీన బొంబాయి నగరంలోనీ గోకుల్ దాస్ తేజ్ పాల్ సంస్కృత కళాశాలలో మొట్ట మొదటి కాంగ్రెస్ సమావేశం బ్రిటిష్ రిటైర్డ్ ఐ సి ఎస్ అధికారి ఏవో హోమ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంనకు ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షత వహించారని తెలిపారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 72 మంది ప్రతినిధులు పాల్గొని దేశ స్వతంత్ర ము కోసం కాంగ్రెస్ పార్టీ నీ స్థాపించారని పేర్కొన్నారు. మహాత్మ గాంధీ నేతృత్వంలో 1920 లో స్వాతంత్ర పోరాటంను ప్రారంభి, కాంగ్రెస్ పార్టీ అహింసా మార్గంలో స్వాతంత్రము సాధించినదని అన్నారు. ఈ రోజు దేశం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషించినదని పేర్కొన్నారు. ముఖ్యంగా తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు అమలుచేసి దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించి ప్రజల కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో లాల్ బహదూర్ శాస్త్రి మరింత అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గరీబీ హటావో దేశ్ బచావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. మరియు బ్యాంకులను జాతీయం చేసి సామాన్యులకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు లేని వారికి ఇండ్లు, భూమి లేని వారికి భూములు ఇవ్వడం జరిగినదని అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీనీ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, పీవీ నరసింహారావు నేతృత్వంలో సరళి కృత్రిమ విధానాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను తీసుకుని వచ్చి 100 రోజులు పనిదినాలను తీసుకుని అందరికి పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని, నేటి బిజేపి ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరును తొలిగించడం, కేంద్ర ప్రభుత్వం 100 శాతం ఇవ్వవలసిన గ్రాంట్ ను 60 శాతం కేంద్ర వాటా,40 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా గా మార్చడం ద్వారా త్వరలోనే ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందని పేర్కొన్నారు. కాబట్టి దేశంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ నీ తిరిగి అధికారంలోకి తీసుకుని రావాలని కోరారు. కనుక ప్రజల చేత కాంగ్రెస్ పార్టీ ని తిరిగి తీసుకొని వచ్చేవరకు కృషి చేస్తామని, బీజేపీ నుండి దేశాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరంద

నాయకులు, కార్యకర్తల భారీ కేకును కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. అందరికీ మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్ భాష, సుంకన్న గౌడు, పాములపాడు జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాల నాయకులు అత్తావుల్లా, సికందర్, మద్దిలేటి, మనోహర్, ఇంతియాజ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

## కర్నూలులో ఘనంగా కాంగ్రెస్ 141వ వ్యవస్థాపక దినోత్సవం షేక్ జిలాని భాష

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 28)**
కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధుల పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన చరిత్రాత్మక పార్టీ కాంగ్రెస్ పార్టీదేనని సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష అన్నారు. ఆదివారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం, కళా వెంకట్రావు భవనంలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని, మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహానేతలు కాంగ్రెస్ పార్టీ ద్వారా స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారని పేర్కొన్నారు. అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తలకు కూడా రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందని, గల్లీ నాయకులను ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని




భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఖచ్చితంగా లభిస్తాయని తెలిపారు. హామీల అమలులో విఫలమైన బీజేపీ ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. కార్యక్రమానికి ముందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా



బయలుదేరి కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కులో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో మరో ఇద్దరిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో ప్రజలకు ముప్పు

## ఇప్పటివరకు ఐదుగురిపై జిల్లా బహిష్కరణ: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 28)**కర్నూలు జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న చెడు నడత కలిగిన వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని షరీన్ నగర్‌కు చెందిన వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివ కుమార్ లపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ అయ్యాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు



పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతున్న నేపథ్యంలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రతిపాదనల మేరకు వీరిద్దరి క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఐఏఎస్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌లోవడ్డే రేవంత్ కుమార్ పై రౌడీషీట్ నెం. 387,వడ్డే శివ కుమార్ పై రౌడీషీట్ నెం. 388 నమోదై ఉన్నాయి. వీరిద్దరూ మొత్తం ఐదు క్రిమినల్ కేసుల్లో నిందితులు కాగా, హత్యలు, దోపిడీలు, ఎస్సీఎస్టీ వర్గాలపై దాడులు, జులుం, హత్యాయత్నం వంటి పలు తీవ్రమైన నేరాలు నమోదై ఉన్నాయి. గతంలో పలు మార్లు రిమాండ్‌కు వెళ్లి జైలు శిక్ష అనుభవించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకువడ్డే రామాంజనేయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్‌వడ్డే తులసి కుమార్‌వడ్డే రేవంత్ కుమార్‌వడ్డే శివ కుమార్‌అనే ఐదుగురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. రౌడీయిజం, అరాచక కార్యకలాపాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే జిల్లా


వడ్డే శివకుమార్


వడ్డే రేవంత్

బహిష్కరణతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతాయని, ప్రశాంతంగా మంచి ప్రవర్తనతో జీవించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చెడు నడత కలిగిన మరికొందరి పేర్లు కూడా జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# పేద రోగుల మనో ధైర్యం సీఎం చంద్రబాబు నాయుడు.

## సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 40 లక్షలకు పైగా, 47 చెక్కులు బాధితులకు అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పేద రోగులు ఇబ్బంది పడకూడదని, ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక భరోసా కల్పించి ఆధుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 47 మంది భాదితులకు, సుమారు రూ. 40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా భాధితులకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మనసున్న మా రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదలు ఆసుపత్రి లో వైద్యం తీసుకొని ఆర్థిక భరోసా కోసం తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా పేదల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేసి మీకు నేనున్నానన్న భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఋణం తీర్చుకోలేనిదన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని మిడ్తూరు మండలం తిమ్మాపురం కు చెందిన ఎన్. అనిత కు (ఫణి భూషణ్ రెడ్డి) రూ. 902645 లు, కర్నూలు నగరం, 4వ తరగతి కాలనీకి చెందిన కమల్ బాషాకు రూ. 405341లు, గడివేముల మండలం కరిమద్దేల గ్రామానికి చెందిన శీల. మల్లేశ్వర్ కు రూ. 116606 లు, పగిడ్యాలకు చెందిన ఎం జయరాఘవ నాయుడుకు రూ. 122195 లు, రుద్రవరం మండలం చిన్న కంబాలూరుకు చెందిన వై. నాగరాజుకు రూ. 131747లు, నంద్యాల మండలం, అయ్యలూరు కు చెందిన టి. పెద్ద అవులన్నకు రూ. 131564లు, అయ్యలూరు కు చెందిన బి. జయలక్ష్మి కి రూ. 15000లు, అయ్యలూరుకు చెందిన బి. జిగ్నేష్ కుమార్ కు రూ. 33037లు, డోన్ మండలం, చిన్న మల్కాపురంకు చెందిన జె. శేఖర్ కు రూ. 50250లు, నంద్యాల పట్టణం, లలితా నగర్ కు చెందినఆదినారాయణ రెడ్డి కి రూ. 121677 లు, నంద్యాల మండలం మిట్నాలకు చెందిన కె. రత్నమ్మకు రూ. 48500 లు, సిరివెళ్ల మండలం చెన్నూరుకు చెందిన జి రాహుల్ రుషికి రూ. 20000లు, సిరివెళ్ల మండలం కోటపాడుకు




చెందిన రాణెమ్మ కు రూ. 20000 లు, ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల కు చెందిన డి. దస్తగిరికి రూ. 25000 లు, నంద్యాల పట్టణం ఫరూక్ నగర్ కు చెందిన ఎ. శివ శంకర రెడ్డికి రూ. 48795లు, నంద్యాల ఎన్ జి ఓ కాలనీకి చెందిన టి సరితకు రూ. 34000 లు, కొత్తపల్లి మండలం గోకవరం కు చెందిన జె దాక్షాయణికి రూ. 42600 లు, రుద్రవరం కు చెందిన కె లక్ష్మీ నరసింహులుకు రూ. 75000లు, కర్నూలు నగరం ఏ పి హెచ్ పి కాలనీ కి చెందిన కె శ్రావణికి రూ. 75785లు, దొర్నిపాడు మండలం చాకరాజువేములకు చెందినభూమా చిన్న నారాయణ కురూ. 35184లు, నంద్యాల చాంద్ బడాకుచెందిన జి యశస్వినిరెడ్డికి రూ. 40000లు, నంద్యాల నీలివీధికి చెందిన బాషాకు రూ. 18500లు, నంద్యాల మండలం అయ్యలూరుకు చెందినకే. హేమకు రూ. 15164లు, ఓర్వకల్లు మండలం, కొమరోలు కు చెందిన వెంకటేశ్వర్లుకు (వైరలు డెత్ ) రూ. 54910లు, పాణ్యం మండలం, నెరవాడ కు చెందిన ఏ. తులసమ్మ కు రూ. 115818 లు, నంద్యాల మండలం చాపిరేవుల కు చెందిన ఇ ఇందిర ప్రియదర్శినికి, రూ. 96572 లు, బండి ఆత్మకూరు మండలం, ఏ. కోడూరు కు చెందినఎస్ శిరీషకు రూ. 20000లు, బండి ఆత్మకూరు మండలం చిన్న దేవలాపురంకు చెందిన కె పుష్పలతకు రూ. 37378లు, ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ కు చెందిన ఎం. మురళీరెడ్డికి రూ. 73418 లు, మిడ్తూరు మండలం తలముడిపికి చెందిన కె. స్వర్ణలత కు రూ. 50000 లు, గడివేముల మండలం బిలకళగూడూరు కు చెందిన పి ఎస్ నాగలక్ష్మమ్మ కు రూ. 60000 లు, నంద్యాల మండలం ఊడుమాలుపురంకు చెందిన చిన్న వెంకటేశ్వర్లు కు రూ. 30000 లు, బండి ఆత్మకూరు మండలం సింగవరం కు చెందిన ఎస్. షకీర్ బీ కి రూ. 40000 లు, వెలుగోడు మండలం వేల్పనూరు కు చెందిన జి. నాగేశ్వరమ్మకు రూ. 50000 లు, నంద్యాల నీలివీధి కి చెందిన కే. వసుంధర కు రూ. 146712 లు , నంద్యాల మండలం కానాలకు చెందిన ఎం. రాజేశ్వరి కి రూ. 25541 లు, నంద్యాల విశ్వనగర్ కు చెందిన కె. మల్లికమ్మ కు రూ. 26038లు, నంద్యాల మండలం అయ్యలూరు కు చెందిన ఎం. నాగభూషణం కు రూ. 122220 లు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల కు చెందిన భూమా మనోజ్ కుమార్ రెడ్డి కి రూ. 69584 లు, కర్నూలు రాఘవేంద్ర నగర్ కు చెందిన పి. చంద్రమ్మ కు రూ. 55000 లు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం కు చెందిన అశ్వత్థామయ్య కు రూ. 25655 లు, కర్నూలు నగరం రామచంద్ర నగర్ కు చెందిన టీ. తేజేశ్వరి కి రూ. 18000 లు, నంద్యాల వి సి కాలనీ కి చెందిన అబ్దుల్ రసీదు కు రూ. 31000 లు, అవుకు మండలం మిట్టపల్లి కి చెందిన కే. సరోజ కు రూ. 35000 లు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీ కి చెందిన ఏ. జయలక్ష్మమ్మ కు రూ. 69327 ల చెక్కులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేయగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# 29న కలెక్టరేట్ ఆవరణలో పెద్దఎత్తున రెవెన్యూ క్లినిక్స్

## రెవెన్యూ సమస్యలకు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా వేగవంత పరిష్కారం

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**



జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ఈ నెల 29వ తేదీ సోమవారం రోజున కలెక్టరేట్ ఆవరణలో జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ఏడు రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు హాజరై ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. రెవెన్యూ, అడంగల్ సవరణలు, 22ఎచుక్కల భూముల క్రమబద్ధీకరణ, అసైన్డ్ భూములుభూ ఆక్రమణలు, రెవెన్యూ కోర్టు కేసులు, సర్వేరీ సర్వే, దేవాదాయవక్ఫ్ భూముల సమస్యలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల అర్జీలకు వేగవంతమైన పరిష్కారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# ఈ నెల 29న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## అర్జీలు "meekosam.ap.gov.in" లో నమోదు చేసుకోవచ్చు

## సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 29న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో **meekosam.ap.gov.in** ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# రైతుల పొలంలో మాకి బాత్ కార్యక్రమం



**గుత్తి డిసెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా కిసాన్ మోక్ష అధ్యక్షుడు కడపం దామోదర్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ ఇన్చార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి సమక్షంలో జిల్లా ఉపాధ్యక్షులు అప్పాల రంగస్వామి రెడ్డి, పాటిల్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ద రామకృష్ణ యాదవ్ చిన్న ఆంజనేయులు సమక్షంలో మంకీ బాత్ కార్యక్రమం అనంతపురం జిల్లా గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామంలో అప్పాల రంగస్వామి రెడ్డి పొలంలో ఎద్దుగానియా ఆర్గానిక్ పది రకాల ఆయిల్ ఉత్పత్తి కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దాదాపు 20 నుండి 30 మంది రైతు సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు పాలమూరు చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి కందుల హేమలత రాయల్ నారాయణ నాగేపల్లి లక్ష్మయ్య మహేశ్వర్ రెడ్డి నరసింహులు వాసుదేవా రెడ్డి పవన్ దేవేంద్ర కొల్లె మరియు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే

## వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు

## తీవ్రంగా స్పందించిన పేర్నినాని

## గతంలో బాలయ్య సినిమాలు, బాబు పుట్టినరోజుకు ఇలా చేయలేదా అని ప్రశ్న



రాష్ట్రంలో ఫ్లెక్సీల వద్ద జంతుబలులు ఇచ్చి రక్తతర్పణాలు చేసే సంస్కృతిని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఫ్లెక్సీల వద్ద జంతుబలి ఇచ్చారనే ఆరోపణలతో వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై పేర్ని నాని ఆదివారం స్పందించారు. "గతంలో బాలకృష్ణ సినిమా విడుదలైనప్పుడు, చంద్రబాబు పుట్టినరోజున టీడీపీ కార్యకర్తలు జంతుబలులు ఇవ్వలేదా? అప్పుడు ఈ చట్టాలు గుర్తుకు రాలేదా?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాదా అని నిలదీశారు. వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని, భయాందోళనలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను నాని ఖండించారు. అరెస్టయిన కార్యకర్తలను నేరస్తుల్లా రోడ్లపై ఊరేగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "జంతుబలి ఇవ్వడం నిజంగా చట్టవిరుద్ధమైతే, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల జాతరల్లో జరిగే బలులను కూడా ప్రభుత్వం నిషేధించగలదా? లేక ఈ చట్టం కేవలం వైసీపీకి మాత్రమే వర్తిస్తుందా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తూర్పు గోదావరి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఇటీవల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు మొత్తం 14 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# నిరుపేదలకు చూపునిస్తున్న

## ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఐ క్యాంప్.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్.**
కంటి సమస్యలతో చూపు కనరాక కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎడారిలో వయాశీస్సుల ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత ఐ క్యాంపు ఆదివారం నిర్వహించరు, తిరుపతి అరవింద హాస్పిటల్ సౌజన్యంతో ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, ఆయన సతీమని ముక్కా వరలక్ష్మి పేదలకు చూపునివ్వాలన్న సదుద్దేశంతో ఫౌండేషన్ ద్వారా ఈ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . నియోజకవర్గంలోని రైల్వేకోడూరు ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు మండలాల నుంచి కంటి సమస్యల బాధపడుతున్న నిరుపేదలు వృద్ధులు దివ్యాంగులు వికలాంగులు అధిక సంఖ్యలో పార్టీలకు అతీతంగా ఉచిత కంటి శిబిరంలో పాల్గొన్నారు, ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి అరవింద హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఆపరేషన్ల అవసరమైన వారికి తిరుపతిలోని అరవిందా హాస్పిటల్ కు తదుపరి వైద్య పరీక్షల నిమిత్తం మరియు ఆపరేషన్ల కొరకు అరవింద హాస్పిటల్ పంపించడం జరిగినది, చిన్న చిన్న కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేశారు, అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరానికి అరవింద హాస్పిటల్ నుంచి ప్రత్యేకంగా డాక్టర్లను ఆహ్వానించి, ఇటీవల కోడూరులో నిర్వహించిన 6వ ఐ క్యాంపు నందు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఫాలో అప్ చెకప్ చేయించి ఆపరేషన్ అనంతర ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు డాక్టర్లు అందించారు. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరిని డాక్టర్లు క్షుణ్ణంగా పరీక్షించి, వారి ఆరోగ్యం పూర్తిగా బాగుందని స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా, ఈ కంటి వైద్య శిబిరంలో కొత్తగా ఓపీ సేవలను కూడా ప్రారంభించి, చూపు సమస్యలతో బాధపడుతున్న పలువురికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స, శస్త్రచికిత్సలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా, సులభంగా కంటి వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్లతో మాట్లాడి, శిబిర ఏర్పాట్లను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. ఈ ప్రాంత పేద ప్రజలకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆపద్బాంధవిలా దొరికిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే మా ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఇలాంటి కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి. అరవింద హాస్పిటల్ డాక్టర్లు సహకరించి ఇక్కడికి వచ్చి సేవలందించడం అభినందనీయం. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ప్రజలకు పెద్ద ఊరట కలిగిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మృత్యుంజయశ్వర స్వామి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి బట్టి



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్** స్థానిక మృత్యుంజయశ్వర స్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకటనారాయణ బట్టి దర్శించుకున్నారు తొలుత చెడుగుట్లపల్లి మార్గంలోని నాగుల రాళ్లకు అభిషేకం చేసిన అనంతరం మృత్యుంజయశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షిత్ లు కుమారస్వామి మహేష్ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పరమశివుడు పార్వతీదేవి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం వేద ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో జనరాజశెట్టి, తానాదర్ నాగరాజా , స్థానికులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లి లో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సమ్మేళన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఉదయాన్నే చౌడేశ్వరి దేవి ఆలయం నుంచి వివిధ దేవతల చిత్రపటాలు భగత్ సింగ్ చిత్రపటాన్ని పట్టణంలో భారీ సంఖ్యలో హిందువులంతా కలసి ఊరేగించారు ఊరేగింపు అయిన తర్వాత కళ్యాణ గంగమ్మ ఆలయం వద్దకు చేరుకొని హిందూ సమ్మేళనానికి సంబంధించిన వక్తలు సభలో ప్రసంగించారు. హిందువులు చేపట్టాల్సిన విధివిధానాలను గురించి అవగాహన కల్పించారు అనంతరం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హిందూ సమ్మేళనం సందర్భంగా చవడేపల్లి పట్టణం కాషాయ రంగును పులుముకుంది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్యనిర్వాహక కమిటీ సభ్యులు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన హిందువులు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో చెక్కభజనలు, కోలాటలు పలువురిని అలరించాయి.


# రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సేన పయనం





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ 28 డిసెంబర్**
చిత్తూరు జిల్లా నూతన కమిటీ ప్రకటనలిబహుజన సేన సంస్థ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా, బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుల ఆదేశాల మేరకు నేటి నుండి అన్ని మండలల్లో మండల స్థాయి మరియు గ్రామస్థాయి కమిటీలను ఎన్నుకునే ప్రక్రియల భాగంగా ఈరోజు చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ గారి ఆధ్వర్యంలో ఈ కమిటీల ఎంపిక ప్రక్రియ జరిగింది. 1. చిత్తూరు జిల్లా కార్యవర్గ సభ్యులుగా – కుప్పం వేలు 2. కుప్పం నియోజకవర్గ అధ్యక్షులుగా మహేష్3. కుప్పం నియోజకవర్గ వర్కింగ్ కమిటీ విభాగ సభ్యులుగా కర్లగట్ట వేణు4. కుప్పం నియోజకవర్గం కోశాధికారిగా రవి. శాంతిపురం మండల కమిటీ1. శాంతిపురం మండల అధ్యక్షులుగా జై చంద్ర2. ఉపాధ్యక్షులుగా మంజునాథ్. 3. అధికార ప్రతినిధిగా జి. మంజునాథ్ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి ఆశయ సాధన మరియు బహుజనులకు లి"రాజ్యాధికారమే అజెండా"గా బహుజన సేన ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మరియు మైనార్టీ (ముస్లిం) సోదరులందరూ ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యమని, అదే లి"బహుజన సేన సంకల్పం"లితో ప్రతి గ్రామంలోనూ సంస్థ ని తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోవిందప్ప (శివరామపురం) గారు గత 15 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని, నూతన కమిటీ సభ్యులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం బహుజన సేన నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవిపురం లో వైభవంగా గంగమ్మ జాతర.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం జివిపురం గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతర ఆదివారం జరిగిందిగంగమ్మ దేవాలయాన్ని జీవి పురం గ్రామ పురవిధులను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకారప్రయంగా ఆలయ కమిటి నిర్వహించారు, గ్రామస్తులు విచ్చేసిన బంధుమిత్రులు భక్తిశ్రద్ధలతో గంగమ్మ దేవతకు పూజలు నిర్వహించారు,గ్రామంలో అన్నదాన కార్యక్రమం కుడా ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఫణీంద్ర, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి పల్లా నారాయణ, ఆలయకమిటి పలువురు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగినది, పల్లా నారాయణ ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు మాజీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయుడు ముఖ్యఅతిదులుగా విచ్చేశారు గంగమ్మ దేవతకు పూజలు చేసి అర్చకుల నుండి తీర్థప్రసాదాలు అందుకున్నారు, పార్టీలకు అతీతంగా పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు సంఘీభావం తెలియజేశారు,పార్టీ సీనియర్ నాయకులు కట్ట బాలాజీ గునిపాటి రాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పల్లా వెంకటసుబ్బయ్య,, ఓబులవారిపల్లి మాజీ సర్పంచ్ ఓబిలి శ్రీధర్ రెడ్డి, వైసిపి నాయకులు కొమ్మూరుభాస్కర్ రెడ్డి,దాసి రెడ్డి గారి సురేందర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగేంద్ర, సురేందర్ నాయుడు పాల్గొన్నారు, ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు గంగమ్మను దర్శించుకుని పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా పాల్గొని జాతరను జయప్రదం చేశారు..

# హెల్మెట్ ధారణపై జర్నలిస్టుల భారీ అవగాహన బైక్ ర్యాలీ

## రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడాలనే లక్ష్యంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం కార్యక్రమం


### డిసెంబర్ 30 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్'కు సహకరించాలి ట్రాఫిక్ సీఐ మన్సూర్ ఉద్దీన్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 28)**
రహదారి ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్ల పోతున్న అమూల్యమైన ప్రాణాలను కాపాడటం, ప్రజల్లో హెల్మెట్ ధారణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యు. జి. ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీని ట్రాఫిక్ సీఐ మన్సూర్ ఉద్దీన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో కర్నూలు నగరంలో 42 మంది, జిల్లా వ్యాప్తంగా సుమారు 280 మంది రహదారి ప్రమాదాల్లో మృతి చెందడం తీవ్రంగా కలిచివేస్తోందని పేర్కొన్నారు. ఈ మరణాల్లో అత్యధిక శాతం హెల్మెట్ ధరించకపోవడమే కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీ నుంచి అమలులోకి రానున్న 'నో హెల్మెట్ నో పెట్రోల్' విధానానికి ప్రజలందరూ సహకరించాల్సిన అవసరం ఉందని సీఐ మనసురుద్దీన్ విజ్ఞప్తి చేశారు. యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు దండు విద్యాసాగర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు శాఖకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవవచ్చని, ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధిగా హెల్మెట్ ధరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ మాట్లాడుతూ, నిర్లక్ష్యం వీడి హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు నిలుస్తాయని పేర్కొన్నారు. "అమ్మ జన్మనిస్తేడ హెల్మెట్ పునర్జన్మనిస్తుంది" అనే నినాదంతో ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీ నూతనపేట నుంచి కొండారెడ్డి బురుజు, కలెక్టరేట్ మీదుగా సాగి రాజ్ విహార్ సర్కిల్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ హుస్సేన్ భాష, ట్రాఫిక్ సిబ్బంది, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు సత్యనారాయణ, గిలిగిత్త విజయ్, నాగేంద్ర, మధు, లోకేష్, వడ్డేమాన్ విజయ్, , కిషోర్, రాజశేఖర్, వారణాసి ప్రసాద్, పరమేష్, మధుబాబు, లక్ష్మీనారాయణ, మధుసూదన్, వై. వి. రెడ్డి, దామోదరం, మల్లి, జయబాబు, ఆజాద్, దానేష్, సంజీవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వరకూ మద్యం దుకాణాలా?:



హైదరాబాద్ః డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేస్తామంటూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఒకవైపు చెబుతుంటే ఈ నెలాఖరున కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలంటూ మద్యం దుకాణాలకు అర్ధరాత్రి వరకూ అనుమతించడం ఏమిటని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక మంది డ్రగ్స్ సేవిస్తున్నారని, విచ్చల విడిగా విక్రయాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. దీనిపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త సంవత్సరం వేడుకల కోసమంటూ మద్యం దుకాణాలను అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు అనుమతించడం పట్ల రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు.

# సందడి చేసిన శంబాల చిత్ర బృందం





**అనంతపురం మల్టీప్లెక్స్, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో శంబాల చిత్ర బృందం సందడి చేసింది. అందులో భాగంగా ఆదివారం హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్ , సినీ నటుడు సాయికుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు ఆధ్వర్యంలో నగరంలోని మాసినేని గ్రాండ్ హోటల్ నుంచి త్రివేణి థియేటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. థియేటర్లో అభిమానులతో చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు చిత్ర బృందాన్ని సన్మానించారు. శంబాల చిత్రాన్ని ఇంత మంచి విజయం అందించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని మంచి చిత్రాలతో ముందుకు వస్తామని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. ఈ నెల 25న విడుదలైన శంబాల చిత్రం ఇవాల్టి వరకు అన్ని థియేటర్లు ప్రేక్షకులతో కలకలలాడు తున్నాయని ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి విజయాలను ప్రేక్షకులు మరిన్ని అందించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా కామ్రేడ్ సుబ్బారావు వర్ధంతి



**అనంతపురం రూరల్ డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** రూరల్ మండల పరిధిలోని భగత్ సింగ్ నగర్ నందు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు కామ్రేడ్ పాణిగ్రాహి సుబ్బారావు గారి 56 వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పాణిగ్రాహి సుబ్బారావు గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఇవాళ అర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు జిల్లా అధ్యక్షుడు నాగభూషణం కమిటీ సభ్యులు రాజేష్ కళాకారులు నాగలక్ష్మి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ జిల్లా కోశాధికారి రాయుడు జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రి స్వామి పట్టణ పేదల సంఘం అధ్యక్షులు వీరనారప్ప కార్యదర్శి ఎల్బినగర్ భాష ఫక్రుద్దీన్ రాజు నాగరాజు మున్నా ఓపిడి ఆర్ సహాయ కార్యదర్శి ప్రకాష్ కమిటీ సభ్యులు కాజా జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు... పవన్ సూచనను సమర్థిస్తున్నాం: నాగబాబు



పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలంటూ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన సూచనను తాను బలంగా సమర్థిస్తున్నట్లు ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పష్టం చేశారు. తెలుగు వారి కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయుడిని ఆ విధంగా గౌరవించుకోవాలని ఆయన అన్నారు. ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో చార్టర్డ్ అకౌంటెంట్ పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “ఆర్యవైశ్యులు అనగానే మొదట గుర్తుకొచ్చేది పొట్టి శ్రీరాములే. నెల్లూరులో డిగ్రీ చదివేటప్పుడు రోజూ ఆయన విగ్రహానికి నమస్కరించి తరగతికి వెళ్లేవాడిని. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం. గతంలో ప్రాజెక్టులకు రాజకీయ నాయకుల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని పక్కనపెట్టి, గోదావరి జిల్లాల్లోని ఒక తాగునీటి ప్రాజెక్టుకు పవన్ కల్యాణ్ గారు ఇప్పటికే పొట్టి శ్రీరాములు పేరు పెట్టారు” అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ ప్రజాసేవకే అంకితమయ్యారని, 14 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీని ఈ స్థాయికి తీసుకొచ్చారని అన్నారు. జనసేన మూల సిద్ధాంతాలకు ఎంతో విశిష్టత ఉందని, పార్టీలో కొత్తగా చేరిన వారు ఆ సిద్ధాంతాలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్త సభ్యులతో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడిన వ్యక్తులకు న్యాయం జరగాలి

## ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రజాక్ డిమాండ్ -నిందితులపై పోలీసులు కేసు నమోదు చేయాలి

## బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తాం -బాధితుల పక్షాన నిజనిర్ధారణ కమిటీ



**శ్రీ సత్య సాయి క్రైమ్, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** తాడిమర్రి మండలం పుల్లంపల్లి గ్రామంలో ధనంజయ పార్వతి కుటుంబం పై కొంతమంది వ్యక్తులు విచక్షణారహితంగా దాడులు చేశారు. ఈనెల 24న క్రిస్మస్ సందర్భంగా ఒక ఆటోలో మైకు పెట్టుకుని దారి వెంబడి ప్రచారం చేస్తుంటే వాటిని విన్న బోయ కులస్తులు నరేంద్ర, అశోక్, సతీష్, కిష్టయ్య వెళ్లి మత ప్రచారం చేస్తున్న అంటూ ధనంజయ పార్వతి లను ఫోన్లో బెదిరించారు. పుల్లంపల్లి గ్రామంలో ధనంజయ పార్వతి వీరి ఇల్లు మెయిన్ రోడ్ లో ఉంది. ఎవరో తమ ఇంటి ముందు ఉన్న దారిలో ఆటోలో క్రిస్టియన్ వాళ్లు మైకు పెట్టుకుని ప్రచారం చేస్తుంటే అది మేమే చేస్తున్నట్లు ఫోన్లో దూషించి...వీరి ఇంటి దగ్గరికి వచ్చి దౌర్జన్యం చేసి అనుచిత పదజాలంతో దూషిస్తూ....విచక్షణ రహితంగా దాడి చేశారు. మహిళలు అని చూడకుండా ఆడవారి మెడలోనున్న పుస్తెలను తెంపి బంగారు గొలుసును లాక్కొని వెళ్లిపోయారు. గాయపడిన వారిని ఆరోజు వెంటనే బత్తలపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ధర్మవరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ధర్మవరం అవుట్ పోస్ట్ పోలీసులు బాధితులు ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా... పుస్తెలను దౌర్జన్యం చేసి లాక్కున్నారని చెప్పినా కూడా పోలీసులు వినకుండా... వారికి అనుకూలంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తాడిమర్రి పోలీసులను బాధితులు అడిగితే .... ఆస్పత్రి స్టేట్మెంట్ ప్రకారమే మేము కేసు నమోదు చేశామని, పుస్తెలను లాక్కున్న విషయం మాకు తెలియదని మాట జార వేస్తున్నారంటే ప్రజాస్వామ్యంలో రక్షించాల్సిన రక్షకభటులే వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు. బాధితుల పక్షాన ఉండాల్సిన పోలీసు అధికారులే... దౌర్జన్యం చేసి దాడు చేసిన వ్యక్తులకు సపోర్టుగా నిలుస్తున్నారంటే.... పోలీసులువిధి నిర్వహణలో అలసవత్వం వహిస్తున్నారు. కచ్చితంగా జిల్లా ఎస్పీ వీటిపై స్పందించి బాధ్యులపై కట్టనులు చర్యలు తీసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. బాధితులు ఇస్తున్న స్టేట్మెంట్ ఆధారంగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాల్సిన పోలీసులే.... కేసును పక్కదారి పట్టించే దిశగా బాధితులకు న్యాయం జరగకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులే ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారంటే... పోలీసుల వైఖరి ఎలా ఉందో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డం పడుతుంది. తన ఇంటి ముందు దారిని పోయే క్రిస్టియన్లు ఆటోలో మత ప్రచారం చేస్తున్న వాటిని జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు ధనంజయ పార్వతీలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం. అందులో భాగంగా ఈ దాడి జరిగిన వీడియోలు పత్రికలలో ప్రచురితమయ్యాయి. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వీటిని చూసి ఇంత దారుణంగా దాడి చేయడం వెనుక అగ్రవర్ణాలు నలుగురు వ్యక్తులే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఆదివారం ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో తాడిమరి మండలంలోని పుల్లంపల్లి గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ కిష్ట, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, కే ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నల్లప్ప, కమిటీ మెంబర్ ఓబులయ్య, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర నారాయణప్ప, కమిటీ మెంబర్ కటారి రాజు, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రి స్వామి తదితరులు కలిసి నిజనిద్దారణ కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నిజనిద్దారణ కమిటీలో ప్రధానంగా దాడి జరిగిన కొన్ని సంఘటనలను వివరించారు. అందులో మొదటిదిగా పార్వతీపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని ఖండించారు. అంతేగాక దాడి చేసి మెడలోనున్న పుస్తెలను, బంగారు చైను లాక్కొని వెళ్లిపోయిన వ్యక్తులపై పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్లో ఆ నలుగురు వ్యక్తులపై పేర్లను నమోదు చేయలేదని మండిపడ్డారు. అంతేకాక పార్వతి ధనంజయ కుటుంబ సభ్యులపై అధ్యాయ యత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నరేంద్ర, అశోక్, సతీష్, కిష్టయ్య పై ఉద్దేశపూర్వకంగానే కేసు నమోదు చేయలేదని తీవ్రంగా మండిపడ్డారు. వీటన్నిటిపై నిజనిర్ధారణ కమిటీ ఇక నీది వేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు అందజేయాల్సి ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లానిజ నిర్ధారణ కమిటీ స్పష్టం చేసింది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు వీటిపై స్పందించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** ఎఐసిసి, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.షర్మిలా రెడ్డి పిలుపు మేరకు ఆదివారం అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై.మధు సూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో డిసిసి అధ్యక్షుడు వై.మధు సూదన్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ నాయకుల విగ్రహాలకు పులహారాలు వేసి కాంగ్రెస్ జెండా ను ఎగురవేశారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### దేశ నిర్మాణం లో క్రియాశీలకమైన పాత్ర

ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు వై.మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, భారతదేశ ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో నే అత్యంత బలమైన ఘనమైన పార్టీ అని స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అలాగే స్వతంత్ర భారతదేశాన్ని ఘనతంత్ర దేశంగా మలిచి దేశ నిర్మాణం లో క్రియాశీలకమైన పాత్ర పోశించి కూడు, గూడు.. గుడ్డ అనే నినాదం నుండి నింగికి రాకెట్లు పంపే స్థాయి కి టెక్నాలజీ ని చదువుని విజ్ఞాన్ని ప్రజలకు తాగునిరు సాగునిరు అందించి రైతంగాన్ని వికసింప చేసి వైద్య విద్యా మౌలిక వసతులను కల్పించి భారతదేశ ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచింది అన్నారు. దేశంలో బీజేపీ దేశాన్ని రాజ్యాంగాన్ని, వ్యవస్థలను నాశనం చేస్తోందని సూపరిపాలన సుస్థిరపాలన సుబిక్షమైన సంక్షేమ పాలన కావాలంటే తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావాలని.. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తీసుకోని వస్తామని అందుకు అందరం సంగటితమై కలిసికట్టుగా రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి ని చేస్తామని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి (కేకేసి) జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జల ఈరన్న, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి జాకీర్ హుస్సేన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కిషోర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్, వాసు, మైనార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి, షఫీ, శెట్టూరు మండల అధ్యక్షులు మల్లయ్య, బ్రహ్మ సముద్రం మండలం కన్వీనర్ సన్నప్పయ్య, హాజీ బషీర్ అహ్మద్, పోలక్క, మౌలాదిన్, సుధాకర్, మొహిద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీలోకి టీడీపీ మైనార్టీ నేత చేరిక

## అనంత సమక్షంలో కండువా వేసుకున్న ముక్తియార్










**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత, ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో అనుచరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడానికి టీడీపీ నాయకుడు ముక్తియార్, ఆయన అనుచరులు రావడాన్ని ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైంది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, అభివృద్ధి చేయకుండా అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకుని,ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని ప్రజలకు రక్షణ లేకుండా చేస్తున్నారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని సూచించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ నాయకులు, కార్యకర్తలను లొంగతీసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మరోవైపు ఇంటి గొడవల్లోకి కూడా తలదూర్చి పోలీసులతో పంచాయతీలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. జిల్లా కేంద్రంలో అమాయక ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని, తెలుగుదేశం పార్టీ నేతలే అనంతపురంలో ఆస్తులు కాజేస్తున్నారని, సాక్షాత్తూ టీడీపీ నాయకులే బహిరంగంగా అధికార పార్టీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తున్నారన్నారు. తాడిపత్రి, ఉరవకొండ, రాయదుర్గం, రాప్తాడు వంటి ప్రాంతాల్లో అధికార పార్టీ నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఇంటి పెద్దలు ఎవరైనా చనిపోతే వాళ్ల ఆస్తులపై కన్నేసి అధికార పార్టీ నేతలు కాజేస్తున్నారని విమర్శించారు. అనంతపురంలో అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు రోజుకొకటి బయటకు వస్తున్నాయి. వాళ్ల దౌర్జన్యాలను డైవర్ట్ చేయడానికే నిన్న గుల్జార్‌పేటలో టీడీపీ దిమ్మె తొలగింపు పేరుతో వైసీపీ నాయకుడిని అరెస్ట్ చేశారన్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఐ స్థాయిలో ఉన్న వ్యక్తి నోటికొచ్చిన భాషలో మాట్లాడడం ఏంటిని మండిపడ్డారు. ఇటీవల జిల్లాలో వైఎస్ జగన్ బర్త్‌డే వేడుకలను చేసుకుంటే లా అండ్ ఆర్డర్ పేరుతో కేసులు పెట్టారన్నారు. టీడీపీ వాళ్లకు ఒక న్యాయం.. ప్రతిపక్షాలకు ఒక న్యాయం ఉంటుందాకళ్యాణదుర్గం, రాప్తాడు, ధర్మవరం, కదిరి వంటి నియోజకవర్గాల్లో యాటలు కొట్టారని వైసీపీ నాయకులపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. మరి హిందూపురంలో బాలకృష్ణ ఫొటోకు పొట్టేళ్ల తలలు వేలాడతీస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఎందుకు కేసులు పెట్టలేదని మండిపడ్డారు. ఇటీవల మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తే.. ర్యాలీకి వచ్చారని వైసీపీ నాయకులను స్టేషన్లకు పిలిపించి బైండోవర్ కేసులు పెట్టారు. వ్యవస్థలను పోలీసులే నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలో తమ ఆస్తులు ఆక్రమిస్తున్నారని డాక్యుమెంట్లతో సహా బాధితులు వచ్చినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మేం ఎవరికీ భయపడం.. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తాం. అధికారం అడ్డుపెట్టుకుని కేసులు పెడతామంటే కుదరదు. అన్నింటినీ చట్టపరంగా ఎదుర్కొంటామని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్టవేస్తామని హెచ్చరించారు.

# మైదాన ప్రాంత గిరిజనుల హక్కుల సాధనకై ఉద్యమిద్దాం.

### గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి-గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలి -జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

### గుంటూరు నగరంలో గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల రౌండ్ టేబుల్ సమావేశం -గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి..

### -ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకునేది లేదు.. గుంటూరు నగరం రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతల తీర్మానం

**గుంటూరు డిసెంబర్ 28 ( రిపబ్లిక్ న్యూస్)**

మైదాన ప్రాంత గిరిజనులకు అన్యాయం జరుగుతోందని, రాష్ట్రంలో ఉన్న గిరిజనులు హక్కుల సాధనకై ఉద్యమించాలని, గిరిజనులకు అసెంబ్లీలో ప్రాతినిథ్యం కల్పించాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గుంటూరు నగరం అంబేద్కర్ భవన్ లో ఆదివారం గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు, గూడు, నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. నేటికి ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు దూరం అవుతున్నారని



చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. ఎస్టీలో ప్రధానంగా సుగాలి, చెంచు, ఎరుకల, యానాది నక్కల ఇలా అనేక జాతులు ఉన్నారన్నారు వీరందరికీ సరైన సమాన ప్రాతినిధ్యం లేదన్నారు.రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరావటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిధ్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకి మాత్రమే గిరిజన రిజర్వేషన్ పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా ప్రతి ఒక్క గిరిజనుడు కృషి చేయాలన్నారు.అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘ నాయకులంతా సంఘీభావం తెలిపారు ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, కార్యదర్శి కె. రవి నాయక్,ఆర్ కృష్ణ నాయక్,డి చంద్ర నాయక్,మోహన్ కుమార్ ధర్మ , కేసీ పెంచులయ్య, పేరం సత్యం, ఆర్, సైదా నాయక్,రంగా నాయక్ దుర్గ నాయక్ హనుమంత్ నాయక్ విష్ణు నాయక్, ప్రసాద్ నాయక్,ఆర్ అంజీ నాయక్తదితరులు పెద్దలు పాల్గొన్నారు..

# జాతీయ అవినీతి వ్యతిరేక ఎండోమెంట్ కమిటీకి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ గ్రౌండ్ ఓపెనింగ్

### గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా ఐడీ కార్డులు, సర్టిఫికెట్ల పంపిణీ

**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారంజాతీయ అవినీతి వ్యతిరేక ఎండోమెంట్ కమిటీకి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఆదివారం కర్నూలులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ లో పని చేస్తున్న కొంతమంది సభ్యులకు ఐడీ కార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. డిసెంబర్ 28, 2025 ఆదివారం ఉదయం 10 గంటలకు టీ.జి కళ్యాణమండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ పాటిల్ బి క్యాంప్ టీజి కళ్యాణ మండపం నందు జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులకు ఐడీ కార్డులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తోందని, ప్రజల నమ్మకంతో పాటు



సేవాభావంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. సభ్యులు మరింత బాధ్యతతో పనిచేసి సంస్థ ప్రతిష్ఠను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారూకార్యక్రమంలోడా. రాజేష్ శుక్లా వృత్తిపరులు, ట్రైనర్, ప్రవీణ్ పాటిల్ నేషనల్ యూత్ ప్రెసిడెంట్, రోజా క్వీన్ జాయింట్ సెక్రటరీ, కె.వి. బడేసా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్, టి.జె. ప్రకాష్ రావు ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జ్తదితర ప్రముఖులు ఏపీ సెక్రటరీ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ రామాంజనేయులు, లాయర్ నీరజంమ్మ, లాయర్ వేణుగోపాల్,పూల శ్రీనివాస్ రెడ్డి, కోడుమూరు మద్దిలేటి, కర్నూలు నాగేంద్రరావు, శకునాల రామకృష్ణ గౌడ్ ప్రకాష్ స్వామి తదితరులుపాల్గొన్నారు..

# ఘనంగా ఓర్వకల్ మండల టిడిపి కన్వీనర్ బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి జన్మదిన వేడుకలు

### నాగిరెడ్డి నిరంతరం ప్రజల కోసమే పనిచేసే వ్యక్తి కులమత భేధాలు లేకుండా

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారం రోజున,ఓర్వకల్ మండల టిడిపి కన్వీనర్ బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ కులం, మతం, వర్గ విభేదాలు లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఏ వ్యక్తి అయినాఫోన్ చేసినా అన్నా అంటే ఏ టైంలో అయినా పగలైనా అర్ధరాత్రిలో గాని పలికే వ్యక్తి ప్రజల గుండెల్లో ఉన్న వ్యక్తి నాగిరెడ్డి ఇలాంటి వ్యక్తి ఓర్వకల్లు మండల టిడిపికన్వీనర్ గా ఉండడం మండలంలో ఉన్న గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఆయన ఇంకెన్నో పదవులు పొందాలని ఓర్వకల్లు మండల ప్రజలు నాగిరెడ్డికి ఆ దేవుండ్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఓర్వకల్లు మండల ప్రజలు కోరుకుంటున్నారు ఈ పుట్టినరోజు సందర్భంగా అన్ని పార్టీల వాళ్లు పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# గొప్పగా బెంగుళూరు బేకరీ ప్రారంభం

### ప్రారంభించిన ఎలకంటి కుటుంబ సభ్యులు -కస్టమర్లకు అనుగుణంగా స్వీట్లను నాణ్యతగా అందజేస్తాం

### ముందుగా కస్టమర్ల దేవుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎలకంటి కుటుంబ సభ్యులు













**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**

రుచి, నాణ్యత ప్రామాణికంగా బేకరీను ప్రారంభించామని నిర్వాహకులు ఎలకంటి విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సీఎంఆర్ కాంప్లెక్స్ ప్రక్కన బెంగుళూరు బేకరీ ని గొప్పగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విష్ణువర్ధన్, మోహన్ కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, శివానంద తదితరులు పాల్గొన్నారు.అందులో భాగంగా ప్రత్యేకంగా ఇడుగుంజు స్వీట్లతో విగ్రహ ప్రతిమను తయారు చేశారు.35 కిలోలతో 18 రకాల



స్వీట్లు వాడి వారం రోజులుగా కష్టపడి తయారు చేసామని పేర్కొన్నారు. ఈ ఇడుగుంజు స్వీట్ల విగ్రహాన్ని నాలుగు అడుగుల ఎత్తుతో దాదాపు మూడు మూడు అడుగుల వెడల్పుతో ప్రత్యేకంగా తయారు చేసినట్లు నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎలకంటి విజయ్ కుమార్, ఎలకంటి శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరు బేకరీని ప్రారంభించి, తమ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కీర్తిశేషులు తండ్రి శేషయ్య తల్లి సువర్ణమ్మ దీవెనలతోఈ సందర్భంగా ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ1989లో కేవలం ఒక ఓలిక సెంటర్ ప్రారంభించి తన వ్యాపారాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఓనర్ జె.నాగభూషణంప్రేరణ వల్ల తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసి అంచలంచెలుగా ఒక ఉన్నత స్థానానికి ఎదిగామని తెలిపారు. తమ కుటుంబ సభ్యులు కీర్తిశేషులు తండ్రి శేషయ్య తల్లి సువర్ణమ్మ దీవెనలతో ఎలకంటి కల్పన(ఎలకంటి విజయ్ కుమార్ భార్య ),కొడుకు సాయి కుల్వంత్, తమ్ముడు ఎలకంటి శ్రావణ్ కుమార్ భార్య సాయి లక్ష్మి, కొడుకులు దరహాస్, జ్యోతి ప్రభో వారి సహాయ సహకారాలతో బెంగళూరు బేకరీని విజయవంతంగా నడిపిస్తున్నామన్నారు. 1989లో కేవలం ఓలిగ సెంటర్ తో ప్రారంభంఅందులో భాగంగా తమ బేకరీలో కస్టమర్ల దేవుళ్ళు ఇచ్చిన ఆర్డర్ మేరకు కేవలం ఐదు నిమిషాలలో వారికి నచ్చిన, మెచ్చిన స్వీట్లను తయారుచేసి అందజేస్తామన్నారు. అయితే నీతి మిఠాయి, బట్లవా, డ్రై ఫ్రూట్స్ స్వీట్లు మొదలకు ముఖ్యమైనవి అందుబాటులో ఉన్నాయని, అతి తక్కువ ధరలకే అందజేస్తామని తెలిపారు. రుచికి, నాణ్యతకు బెంగుళూరు బేకరీ మారుపేరని సూచించారు.అనంతపురం నగరంలో ఎల్ల కంటి ఫ్యామిలీ నిర్వహిస్తున్న బెంగళూరు బేకరీ కస్టమర్లకు అందుకు అనుగుణంగా ఉందని తెలిపారు. 1989లో కేవలం ఓలిగ సెంటర్ తో ప్రారంభించి, 2025 సంవత్సరం నాటికి అతిపెద్ద బేకరీగా వినియోగదారులకు ముందుకు చేరువైందని తమ ఆశాభావం వ్యక్తపరిచారు. అయితే మొత్తం 65 మందితో తమ బేకరీ ని నిర్వహిస్తున్నట్లు ఎలకంటి విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# ఎయిర్ పోర్టులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు భేటీ

### గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా సమావేశం

### పలు కీలక అంశాలపై ఇరువురు నేతల మధ్య చర్చ

### మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావును పరామర్శించిన సీఎం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆదివారం నాడు సమావేశమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని ఢిల్లీకి తిరిగి వెళుతున్న సందర్భంగా, గన్నవరం విమానాశ్రయంలో నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రం నుంచి అందాల్సిన సహకారం వంటి విషయాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. సుమారు కొద్దిసేపు సాగిన ఈ భేటీలో పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు.. కృష్ణా జిల్లా పెద్దఅవుటపల్లిలోని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు నివాసానికి వెళ్లారు. ఇటీవల కంభంపాటి మాతృమూర్తి వెంకటనరసమ్మ మరణించిన నేపథ్యంలో, రామ్మోహన్ రావును, ఆయన కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటనరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి

# ‘మీ ఇంటికి- మీ డాక్టర్’

## నంద్యాల జిల్లాలో గిరిజన చెంచు కుటుంబాలకు మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు

## వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, డ్రైవర్ల పోస్టులకు ఆహ్వానంజిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలోని గూడేలలో నివసిస్తున్న నిరుపేద చెంచు గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ‘మీ ఇంటికిఆ మీ డాక్టర్’ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, న్యూఢిల్లీకి చెందిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఫౌండేషన్ (=జుజ ఖీశీబఅస్త్రఅశీఅ) ఆర్థిక సహకారంతో నంద్యాల జిల్లాలో అమలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షులైన గవర్నర్ గారి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టును జిల్లాలో రూ.1.20 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చెంచు కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు మొబైల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ఇంటి వద్దకే ప్రాథమిక వైద్య సేవలు



అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ సమన్వయంతో మొబైల్ హెల్త్ క్లినిక్స్‌ను నిర్వహించి ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. మాతా-శిశు మరణాలను తగ్గించడం, సంక్రమణ వ్యాధుల నియంత్రణ, ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాల్లో నూరు శాతం టీకాల కవరేజీ సాధించడం, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైద్య పర్యవేక్షణ అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె వివరించారు. ఈ మొబైల్ హెల్త్ క్లినిక్ నిర్వహణ నిమిత్తం డాక్టర్, నర్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పోస్టుల వివరాలు : అర్హతలు – వేతనాలు :డాక్టర్ : ఎంబీబీఎస్ / ఎండీ పూర్తి చేసి ఉండాలి. నెలవారీ వేతనం – రూ.80,000/-నర్స్ : జీఎన్ఎం / బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉండాలి. నెలవారీ వేతనం – రూ.25,000/-ఫార్మసిస్ట్ : బీ.ఫార్మసీ / డిప్లొమా ఇన్ ఫార్మసీ పూర్తి చేసి ఉండాలి. నెలవారీ వేతనం – రూ.18,000/-డ్రైవర్ : హెవీ వాహనాలు నడిపేందుకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. కనీసం ఐదేళ్ల అనుభవం తప్పనిసరి. నెలవారీ వేతనం – రూ.18,000/-ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో కూడిన దరఖాస్తులను **redcrossnandyal@gmail.com, redcross-ap@gmail.com** ఈమెయిల్ చిరునామాలకు 2026 జనవరి 15లోపు పంపాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జి. రాజకుమారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

## పోలీసు అధికారులు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా

## మెలగాలిచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి



**నంద్యాల క్రైం, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని



కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## నంద్యాల నియోజకవర్గం రాజీవ్ గాంధీ భవనం

# కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు

# 141 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ నంద్యాల నియోజకవర్గం కల్పనా సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్ గారు మాట్లాడుతు భారతదేశ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ. బ్రిటిష్ బానిస సంకెళ్ళను విముక్తి చేసి, దేశానికి స్వాతంత్ర్యం సాధించి, నవ భారత నిర్మాణానికి పునాదులు వేసి, దేశాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ. త్యాగం నుంచి స్వప్నం వరకు, ఉద్యమం నుంచి పాలన వరకు దేశమంటేనే కాంగ్రెస్. నాడు కాంగ్రెస్ సారధ్యంలో ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితమే నేటి అభివృద్ధి ఫలాలు త్యాగాల పునాదులపై కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిలబెడితే, ఇవ్వాళ భారత చరిత్రను కాషాయ పార్టీ చెద పురుగులు తొలుస్తున్నాయి. దేశ సహజ సంపదను తింటున్నాయి. రాజ్యాంగాన్ని మార్చి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వక్రీకరిస్తున్నాయి. వ్యవస్థలను బానిసలుగా చేసి నియంత పాలన చేస్తున్నాయి. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లే భారతావనిని మతం ముసుగులో =ూా వ్యవస్థ కలుషితం చేస్తుంది.అభినవ భారతంలో ఈ దేశానికి మరో స్వాతంత్ర్యం రావాల్సి ఉంది.కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోనే మరో విముక్తి పోరాటం చేయాల్సి ఉంది. దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే మత పిచ్చి గాళ్లను బంగాళాఖాతంలో కలపాల్సి ఉంది ఆనాటి కాంగ్రెస్ శ్రేణుల త్యాగం,ధైర్యం ఆయుధాలుగా చేసుకొని బీజేపీ ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమానికి సిద్ధపడాలని ఈ సందర్భంగా పిలుపు నిస్తున్నాం.ఈ సందర్భంగా నంద్యాల పట్టణ ప్రముఖులు సంఘ సేవకులు సమద్, అంబులేష్ సాంబశివుడు ను సన్మానించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, సేవ దళ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ ఖాన్, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రెటరీ బాలకృష్ణ, మైనారిటీ సీనియర్ నాయకులు అహ్మద్ భాషా, జిల్లా ఉపాధ్యక్షులు జాబోలి సలాం సీనియర్ నాయకులు ఆనందరావు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల వైద్యంలో ఆధునిక విధానాల పై వైద్య సదస్సు

## నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలోనిర్వహించిన హైదరాబాద్ రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్‌సదస్సులో ప్రసంగించిన మహిళా వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ విశాఖ, న్యూరాలజిస్ట్ డాక్టర్ రమ్య, ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ లీనాధ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ అనుపమ మరియు నంద్యాల చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ నయన్ బాబా







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులతో “బాలల వైద్యంలో ఆధునిక విధానాలు“ పేరిట నిరంతర వైద్య విద్యా సదస్సు మధుమణి ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ వివిధ స్పెషాలిటీ వైద్య విభాగాలలో వస్తున్న ఆధునిక మార్పులపై వైద్యులు నిరంతరం వారి పరిజ్ఞానాన్ని పెంచుకోవలసిన అవసరం ఉందని అన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. సదస్సులో ప్రసంగిస్తున్న హైదరాబాద్ రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు నలుగురు కూడా మహిళలు కావడం విశేషమని, వైద్య రంగంలో పెరుగుతున్న మహిళల పాత్రకు ఇది నిదర్శనం అన్నారు.ఈ సదస్సులో “బాలలలో న్యూరో సర్జరీ చికిత్సలు “ అంశంపై న్యూరో సర్జన్ డాక్టర్ విశాఖ బసవరాజ్, “బాలలలో నాళ రహిత గ్రంథులలో వచ్చే జబ్బులపై“ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ జక్కిడి లీనాధ మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. తదుపరి “బాలలలో న్యూరాలజీ అత్యవసర చికిత్సలపై“ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎర్రా అనుపమ సమన్వయకర్తగా నిర్వహించిన చర్చా కార్యక్రమంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ బండి రమ్య, నంద్యాల చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నయన్ బాబా పాల్గొని చిన్న పిల్లలలో నరాలు, మెదడుకు




సంబంధించిన జబ్బులను ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స అందించడం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ సహదేవుడు,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, నంద్యాల ఐఎంఏ కోశాధికారి డాక్టర్ హరిత, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# బలిజలు అన్ని రంగాలలో రాణించాలి..ఐకమత్యంతో ముందుకు సాగాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పిలుపు.

## ప్రొద్దుటూరు బలిజ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**బలిజ కులస్తులు సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని నంద్యాల జిల్లా ప్రముఖ బలిజ సంఘం నాయకుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణ శివారు లోని శ్రీకృష్ణదేవరాయ బలిజ కళ్యాణమండలంలో నూతన సంవత్సరం-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు గుమ్మటమయ్య, అధ్యక్షుడు మంచి రాజా, ఉపాధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు ,కార్యదర్శి జయశంకర్,తదితర ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్, పులివెందుల బలిజ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, గండి ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కృష్ణ తేజ, బ్రహ్మంగారిమఠం బలిజ కళ్యాణ మండపం అధ్యక్షుడు శ్రీరాములు, టిడిపి నాయకుడు,రిటైర్డ్ ఎస్ఐ శంకర్ తో పాటు జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన పలువురు బలిజ సంఘం నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐకమత్యంతో ముందుకు సాగితే బలిజ కులస్తులశీతా మరింత బలంగా ముందుకు సాగవచ్చని అన్నారు. రాజకీయంగా పట్టు ఉన్న ప్రాంతాలలో సర్పంచ్ స్థాయి నుండి కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు వెనుకాడకుండా ముందుకు రావాలని అన్నారు. పోటీ చేసే వారందరికీ అండగా నిలబడి, బలిజ కులస్తులంతా ఐకమత్యంతో మన వారిని మనం గెలిపించుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు భవిష్యత్తు కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బలిజ విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లే విధంగా బలిజ సంఘాలు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా విద్య,ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని రాణించాలని అన్నారు. కడప జిల్లాలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలు ఎక్కడ ఏర్పాటుచేసినా విగ్రహానికి రూ. 10,000 చొప్పున ఐదు విగ్రహాలకు విరాళం అందిస్తానని హర్షద్వారాల మధ్య ఏవిఆర్ ప్రసాద్ ప్రకటించారు. క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి వందలాదిమంది కులస్తులంతా హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాల నిర్వహణలో మరింత ముందుకు సాగాలని ఏవిఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున బలిజ కులస్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రచయిత కొప్పుల ప్రసాద్‌కు

# ‘కవి రత్న‘ పురస్కారం

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** నవ తెలుగు తేజం సచిత్ర మాస పత్రిక, శ్రీ లలిత కళా స్రవంతి (విజయవాడ) వారి వార్షికోత్సవం సందర్భంగా, న్యూఢిల్లీకి చెందిన ఆదిలీల ఫౌండేషన్ సౌజన్యంతో విజయవాడలోని శ్రీ కౌతా పూర్ణానంద కళావేదికలో సాహితీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ గత



నాలుగు సంవత్సరాలుగా ‘నవ తెలుగు తేజం‘ మాస పత్రికలో “కొప్పుల వారి కబుర్లు“ అనే శీర్షికతో ఉత్తమ వ్యాసాలు అందిస్తున్నారు. ఆయన రచనలను గుర్తించి, నిర్వాహకులు ఆయనకు “కవి రత్న“ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ లలిత కళా స్రవంతి అధ్యక్షులు డాక్టర్ పద్మావతి శర్మ, ఆదిలీల ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ రావు గారు పాల్గొని ప్రసాద్‌ను శాలువా, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ“ఈ పురస్కారం నాపై బాధ్యతను మరింత పెంచింది. గత నాలుగు ఏళ్లుగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, భక్తి భావంపై అనేక వ్యాసాలు రాస్తున్నాను. ముఖ్యంగా శతక పద్యాలు, భగవద్గీత శ్లోకాలను ఉదాహరణగా తీసుకుంటూ సమాజానికి మేలు చేసే అంశాలను స్పృశిస్తున్నాను“ అని తెలిపారు.నిర్వాహకులు మాట్లాడుతూ.. కొప్పుల ప్రసాద్ క్రమం తప్పకుండా పంపుతున్న వ్యాసాలు ఎందరినో ప్రభావితం చేశాయని, అందుకే వారిని ఈ పురస్కారానికి ఎంపిక చేశామని పేర్కొన్నారు .కొప్పుల ప్రసాద్‌కు పురస్కారం లభించడం పట్ల నంద్యాల పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, అంతర్జాతీయ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర తదితరులు ఆయనను అభినందించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

### చౌటకుర్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా సొంత నిధులతో

# స్ట్రీట్ లైట్ సోలార్ 9 పోల్స్ లను వేయించిన గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)**
చౌటకుర్ గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి గ్రామంలో గెలిచిన రెండు రోజుల నుంచే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ మంచినీటి సమస్య కోసం నాలుగు బోర్లను వేయించడం జరిగింది గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ నిధులతో డ్రైనేజీ మురికి కాలువలను 30 మంది లేబర్లను పెట్టి ఊరు శుభ్రత కోసం రోజు పనిచేయడం జరుగుతా ఉంది అదే కాకుండా ఈరోజు గ్రామంలో పలానా దగ్గర సమస్య ఉంది అని ఆయనకు తెలిసిన మరుక్షణమే సమస్య ఉన్న దగ్గరికి ఆయనే నేరుగా వెళ్లి సమస్యకు వెంటనే పరిష్కారాన్ని చూపే మార్గం తన వెనకాల ఉన్న కార్యకర్తలకు చెప్పి చేయించడం లేకుంటే స్వయానా ఆయనే వెళ్లి సమస్యల్ని పరిష్కరించడం కోసం సొంత నిద్రతోని కొన్ని లక్షల రూపాయలతో ఇప్పటికే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతా ఉన్నాడు దానిలో భాగంగానే ఈరోజు గ్రామంలో స్ట్రీట్ లైట్ సోలార్ తో కూడుకున్న అతి పెద్ద పోల్స్ ను ఒక పోల్ లక్ష రూపాయల ఖర్చుతో 9 పోల్స్ ను తొమ్మిది లక్షలు పెట్టి ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ మండల ఉపాధ్యక్షులు రామా గౌడ్ విలేజ్ ప్రెసిడెంట్ పార్కుల రమేష్ సీనియర్ నాయకులు పార్కుల ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్ మాజీ సర్పంచ్ కొలుకూరి మొగులయ్య విలేజ్ కారోబార్ పల్లె కుమార్ గౌడ్ గ్రామ వార్డ్ మెంబర్స్ 1 ఎండి షరీఫ్ 3 పి సంతోష 4 డి జైపాల్ రెడ్డి 5 కే వరలక్ష్మి 6 వి గంగారం 7 బి లక్ష్మి 8 బి బాలు 9 రాధా 10 వి అభిలాష్ 11 డి అశోక్ 12 బి సురేఖ తదితరులు పాల్గొన్నారు

# అల్మాయిపేట్ గ్రామంలో శ్రీరామ శాస్త్రి గారి సహకారంతో స్వేటర్ ల పంపిణీ కార్యక్రమం

### రాజన్న మాజీ సర్పంచ్ రవిశంకర్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో







**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో శ్రీ రామ శాస్త్రి గారి సహకారంతో వృద్ధులకు చలి తీవ్రత బాగా ఉన్న సందర్భంగా ప్రతి సంవత్సరం మాజీ సర్పంచ్ బుడ్డోల్ల రవిశంకర్ గారి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాల నుంచి గ్రామస్తులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నప్పటికీ అదే మాదిరిగా ఇప్పుడు హైదరాబాద్ వాస్తవ్యుడైన శ్రీరామ శాస్త్రి గారు గ్రామంలో భూమి కొని వ్యవసాయం కొనసాగిస్తూ మేము కూడా గ్రామస్తులకు ఏదోరకంగా సహకారం అందించాలనే దృఢ సంకల్పంతో ఈరోజు స్వెటర్లు పంచే కార్యక్రమానికి ఒక దాతగా ముందుకు రావడం గ్రామ ప్రజలందరూ అభినందించారు ఇలాగే గ్రామ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని మా వంతు కృషి మీకు ఉంటుందని రాజన్న రవిశంకర్ గార్లు మాట్లాడుతూ గ్రామంలో భూమి కొరడమే గ్రామంలో భూమి కొనడమే కాదు మీరు చేసే సేవ కార్యక్రమానికి గ్రామ ప్రజలు రుణపడి ఉంటారు మీరు ఇంకెన్నో కార్యక్రమాలు ఇలాగే చేయాలని స్వెటర్లు పంచే కార్యక్రమానికి దాతగా వచ్చిన మీరు నీకు ప్రత్యేకంగా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ సేవ దృక్పథంలో పాల్పంచుకున్నందుకు మాకు ఎంతో గౌరవంగా ఉందని ఇలా కార్యక్రమాలకు ఇంకెన్నో చేయాలని మాకు మీ సహకారం మీకు మాసాకారం ఎల్లవేళలా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి దండు బీరప్ప రాయిని సత్యనారాయణ రాయిని అడివయ్యా ఉపేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్యామా గౌడ్ రవీందర్ గౌడ్ బేగరి జాన్ పొట్టి పల్లి చంద్రయ్య మైసగోల్ల రమేష్ శంకర్ గౌడ్ చాకలి మల్లేశం సత్యనారాయణ గౌడ్ రాయిని సంతు ఎండి ఇమ్రాన్ ఎండి గౌస్ ఎండి బాబా మురళి గౌడ్ జూనియర్ నాయకులు పి దేవయ్య సంతోష్ రెడ్డి కుమ్మరి సాయి బేగరి కిరణ్ అంజి రాజన్న యువసేన నాయకులు అందరూ పాల్గొన్న రు

# మాల సంఘాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన అల్లూరి భూమన్న







**పొన్న 28 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఆదివారం పొన్నమాల సంక్షేమ సంఘాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షులు అల్లూరి. భూమన్న. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మాల సంఘానికి ఎన్ని వచ్చాయి. వాటి పనుల తీరము అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో మాల సామాజిక వర్గం పై ఎవరైనా వివక్షత చూపుచున్న వాటి గురించి ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ మెంబర్ అయిశేడ్ల. శశికాంత్ మాల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే రాజ్యాంగం గురించి మరియు చట్టాలపై వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఎస్సీ మాల కులస్తులను ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంలో అంబేద్కర్ సంఘం ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి. భూమన్న, రిటైర్డ్ తహసిల్దార్ బత్తుల. విశ్వంభకర్, తలమడుగు మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుకుంటే. క్రాంతి కుమార్, కార్యదర్శి ఎల్పుల. భూమన్న. సిరికొండ మండలం మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తి. సంజీవ్,పొన్నమాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తి. సుధాకర్, దాసరి. ఏసు పాదం, కొప్పుల. మనోహర్, ధర్మన్న, భీమన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 3న ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

# పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రాక

### కొండగట్టు ఆలయ అధికారులు వెల్లడి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనవరి 3న రానున్నారు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించే తలపెట్టిన 96 రూములు గల సత్రం 35 కోట్ల 19 లక్షలు తో నిర్మించే సత్రానికి భూమి పూజ చేయనున్నారు దీని కొరకు మల్యాల మండలం కొండగట్టు ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ సందర్భంగా చోప్పద శీడి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అలాగే జగిత్యాల్ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిదులు కూడా హాజరై అవకాశము ఉంది

### నేరేడు గుంట గ్రామంలో ఒగ్గు సాయికుమార్

# ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటలు వేరు ఇప్పుడు ప్రజలకు కనీసం స్పందన ఇవ్వడం లేదు

**ఆందోల్ డిసెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామం వచ్చాడు శ్రీమంతుడు అని ప్రజలు ఆశపడి యువ కుర్రాడుగా వచ్చాడని నమ్మకంతో ఓట్లేసి గెలిపిస్తే గెలిచి వారం రోజులు గడవకముందే గ్రామ ప్రజలు ఫోన్ల ద్వారా గాని ఆయన వెనకాల ఉన్న గుప్తా దారులు స్పందించకుండా ఏం చేసుకుంటారో చేసుకోండి అనే పదజాలం తోని ప్రజల్ని ఇబ్బంది పెడతా ఉన్నారు ఐదు సంవత్సరాలు పరిపాలన చేయాల్సినబాధ్యత రెండు వారాల్లో ఆయన యొక్క నీతి నిజాయితీని బయటపెట్టిన ఆయన అనుచరులు దీనిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు సాధ్యమైతే గ్రామ సర్పంచిగా ఎన్నికైన ఒగ్గు సాయికుమార్ రేపు గ్రామపంచాయతీ ఆవరణలో ఉండి గ్రామ ప్రజలకు సరైన సమాధానం చెప్పాల్సిందిగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు లేనిపక్షంలో ఎన్నికల హామీలు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో సాయికుమార్ కిట్టు ఎట్టుపా యే గ్రామంలో ముగ్గురు గర్భిణీలు ప్రసవం సందర్భంగా నువ్వు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంసాయి కిట్టు ఎటు పోయింది అని ప్రజలు ఆలోచనలో పడ్డారు

# మెదక్ నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం





**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)** నేడు నిజాంపేట మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించిన నూతన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరై నూతన సర్పంచులు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు. ముందుగా చల్మెడ కమాన్ నుంచి నిజాంపేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో లభించిన ఆదరణకు ఇది నిదర్శనమని వారు పేర్కొంటూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సర్పంచులు పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుందన్న దృఢమైన నమ్మకంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సర్పంచులు గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా, వివక్ష లేకుండా అందేలా ముందుండి కృషి చేయాలని సూచించారు. ప్రజలు బీఆర్ఎస్ను నమ్మే స్థితిలో లేరని, గులాబీ పార్టీకి కాలం చెల్లిందంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, మహిపాల్ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో నూతన సర్పంచులు పాల్గొనారు.

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమంటే పేద ప్రజల కడుపు కొట్టడమే

### కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్.బత్తుల



**సోనాల 28 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
ఆదివారం సోనాల మండల కేంద్రంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల రమేష్ మాట్లాడుతూ నాడు గ్రామీణ పేద ప్రజలు ఎండాకాలం సమయంలో పని దొరకక వలసలు పోతున్నారన్న ఉద్దేశంతో గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల పని కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ 2005లో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడంజరిగింది. ఈ పని ద్వారా కుంటలలో మట్టిని తీయడం వాగులు వంకలు శుభ్రం చేయడం, చెరువులలో పూడిక తీయడం,కట్టలు వేయడం,చెట్లు నాటడం లాంటి పనులు ప్రవేశపెట్టి, అటు రైతులకు ఇటు గ్రామీణ పేదలు అభివృద్ధి చెందే విధంగా పథకాన్ని తీసుకువస్తే నేడు బిజెపి కేంద్ర ప్రభుత్వం పథకానికి తూట్లు పెట్టే ఉద్దేశంతో పథకం పేరు మారుస్తూ, అదేవిధంగా రాష్ట్రాలు 40 శాతం కేంద్రం 60 శాతం అంటూ రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య చిచ్చులు పెడుతూ పేదప్రజల కడుపుకొట్టే యోచన చేస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ అనాలోచిత నిర్ణయాలను కేంద్రం వెనక్కు తీసుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్.భత్తుల పేర్కొన్నారు.

### గొర్రెలు మేకలకు నక్కలపేటలో నట్టల మందును ప్రారంభించిన...

# రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ధర్మపురి రాయికల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంత చేయాలని ఆదేశించారు శనివారం జగిత్యాల కలెక్టరేట్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష నిర్వహించిన ఆయనే వేసవి ముందే పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణకు ప్రాధాన్యమిస్తూ గొర్రెలు మేకలకు ఉచితంగా నట్టలా నివారణ మందులు పంపిణీ చేస్తుందని ధర్మపురి మండలం నక్కల పేటలో ఆయన ఈ కార్యక్రమంన్ని ప్రారంభించారు

# తెలంగాణ ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

**-సరస్వతి శిశు మందిర్ వాణి సహకార జూనియర్ కళాశాల,గోదావరి వ్యాలీ వ్యవస్థాపకులు శ్రీ కాసుగంటి సుధాకర్ రావు సంతాపం...**

**-జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్ )** ఉపాధ్యాయ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు ఈరోజు టీచర్స్ భవన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కూడా వారే కాబట్టి ముఖ్యమంత్రి వారి విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగింది కాబట్టి ప్రభుత్వ పాఠశాల స్థితిగతులు ఉపాధ్యాయుల సమస్యలు వారికి అవగాహన ఉందని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులతోని టీచర్ ఎమ్మెల్సీ ల తోని మాట్లాడుతున్నారని అదేవిధంగా త్వరలోనే హెల్త్ కార్డులు ఉద్యోగ ఉపాధ్యాయులకు మంజూరు కాబోతున్నాయని వారన్నారు ఉపాధ్యాయ సంఘాల్లో పెద్ద సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతుందని అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పుడు రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో సంప్రదిస్తున్నారని వారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని వారన్నారు అదేవిధంగా టెట్



సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని వారన్నారు సరస్వతి శిశు మందిర్ వాణి సహకార జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు శ్రీ కాసుగంటి సుధాకర్ రావు జగిత్యాల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గోదావరి వాల్యూ స్థాపించి రైతులకు వ్యవసాయ పనిముట్లు తయారుచేసివి రైతులకు అందజేసి వ్యవసాయ అభివృద్ధికి ఎంతో తోడుపడ్డారని వారి తాతగారు జగిత్యాల్ ఎస్ కె న్ ఆర్ డిగ్రీ కళాశాలకు భూమి ప్రధానం చేసి ఎంతోమంది జగిత్యాల ప్రాంత ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని వారన్నారు వారి తాతగారు జగిత్యాల్ నుండి శాసనసభకు రెండు సార్లు ఎన్నికయ్యారని అన్నారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం పైలెట్ గా మండలనికి ఒక పాఠశాలలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ2020 ప్రవేశపెట్టబోతుందని అన్నారు ప్రతి విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ బదిలీలు పదోన్నతులు జరిపించాలని వాటి వలన జీరో స్కూల్స్ బెడద తప్పుతుందని వారన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా కాలం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి డిఏ పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారి కోరారు అనంతరం 2026 టేబుల్ మరియు వాల్ కేలండర్లను శాసనసభ్యులు ఆవిష్కరించారు ఈ మాసంలో పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు కాసుగంటి సుధాకర్ రావు మృతికి సంతాపంగా ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం మాస పత్రిక సభ్యులు అబ్దుల్ జమీల్ ఏవియన్ రాజు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించింది..

## -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్

**రాయికల్ పట్టణం డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించిందని, దేశ నిర్మాణంలో దారిచూపిన పార్టీగా నిలిచిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని 1885 డిసెంబర్ 28న బాంబే (ఇప్పటి ముంబై)లో 72 మంది ప్రతినిధులు సమావేశం అయ్యి స్థాపించారన్నారు.ఇదే సమయంలో కాంగ్రెస్ ను ఆధునిక జాతీయవాద ఉద్యమంగా భావించారని భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద వర్గాలకు పథకాలు నేరుగా అందాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్,రైతుబంధు, పెన్షన్



వంటి పథకాలు కొనసాగిస్తూ నిరుపేదల పక్షాన పోరాడుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా కొన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య, షాకీర్, మున్ను,పొన్నం శ్రీకాంత్, రాకేష్ నాయక్, మోబిన్, గోపాల్, మోబిన్,దాసరి గంగాధర్, తలారి రాజేష్, బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజ్,కటుకం సాయి,మరంపెల్లి రాంకీ,బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందాలన్నదే కూటమి లక్ష్యం

**ఎమ్మెల్యే దగ్గుపాటి**

**టిడిపి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**మొత్తం 31 మందికి రూ.21 లక్షల చెక్కులు అందజేత**

**ఒకటిన్నర సంవత్సరంలో 400 మందికి రూ.4 కోట్లు అందించాం**

**నియోజకవర్గంలో రూ.120 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్న ఎమ్మెల్యే**



**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో ప్రతి పేదవాడికి విద్య, వైద్యం అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 22వ విడత కింద మొత్తం 31 మంది లబ్ధిదారులకు 21లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్లకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్బన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఏడాదిన్నరలోనే 400 మందికి 4కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించిన్నారు. ఇందులో మైనార్టీలకు అత్యధిక శాతం సాయం చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా వైద్యం అందలేదన్న అభిప్రాయం ఉండకూడదని..అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే ఐదు కీలక హామీలు నెరవేర్చినట్లు చెప్పారు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగుల కలపనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. అనంతపురంలో కియా స్థాపన వల్ల 50 వేల మంది కుటుంబాలకు ఉపాధి కలుగుతోందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాకు మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటికే 120 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రతి కాలనీలోనూ రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌళిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రతిరోజు సుమారుగా 50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్లు సరిపుటి రమణ, రాజారావు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు కాయగూరల శ్రీధర్, కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, వన్నూరప్ప, గోళ్ళ సుధాకర్ నాయుడు, బోయ నాగరాజు, కృష్ణం రఘు, ఇమ్రాన్, తాటి మధు, ఇస్మాయిల్, వడ్డే వెంకటేష్, బెస్త అంజి, దాదా ఖలందర్, ముస్తాక్, మహమ్మద్ రఫీ, జయరాం నాయక్, మహిళా నాయకులు చరిత, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇటిక్యాల్ గుడేటికాపు రెడ్డి సంఘ అధ్యక్షునిగా ఎలెటీ జలంధర్ రెడ్డి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ గుడేటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘ అధ్యక్షుడుగా ఎలెటి జలంధర్ రెడ్డి ఉపాధ్యక్షుడుగా బద్దం రమేష్ రెడ్డి కోశాధికారిగా సురకంటి రమేష్ రెడ్డి కార్యదర్శిగా మిట్టపల్లి మధుసూదన్ రెడ్డి ఎన్నికయ్యారు సలహాదారులుగా మిట్టపల్లి రాజరెడ్డి కాటిపల్లి నారాయణరెడ్డిలను నియమిశీచారు కుల బాంధవులు ఐక్యతకు అభివృద్ధికి కృషి చేస్తామని నూతనకార్యవర్గ సభ్యులు అన్నారు



# టి పి యు సి జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్28( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా బోయినపల్లి ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శిగా కొక్కుల రాజేష్ ఎన్నికగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల విద్యా వ్యవస్థ పట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని కోరారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎ నరేందర్ రావు ఉపాధ్యక్షులు వి రాజశేఖర్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ జిల్లా బాధ్యులు కస్తూరి శ్రీధర్ తీగల శ్రీనివాస్ భోగమల్లేశం మలహర్రావు రజినీకాంత్ రమేష్ రాజేశ్వర్ చంద్రశేఖర్ రవీందర్ రామకృష్ణ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు



# చెర్ల కొండాపూర్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ

## గ్రామసభ లో సర్పంచ్ దేవుని రవి

**రాయికల్ పట్టణం డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ 15వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ సర్పంచ్ దేవుని రవి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ దేవుడు అవి మాట్లాడుతూ మనకు చెర్ల కొండాపూర్ మరియు పల్లె కు అవసరమైన చోట మనం పనులు పెట్టాలని అలాగే చెర్ల కొండాపూర్ నుండి రాయికల్ కట్టమీద చెట్లను తీసివేయడం రోడ్డు మీద పడ్డ గుంతలు పూడ్చేయాలని ఆయన సూచించారు ఇట్టి గ్రామ సభకు కార్యదర్శి నరేష్ ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు ఉపాధి హామీ కూలీలు హాజరయ్యారు




# చౌటకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను సొంత నిధులతో మెదక్ చర్చి ప్రత్యేక దర్శనానికి 300 మందిని తీసుకెళ్లడం జరిగింది




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్)**

చౌటాకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి గత వారం రోజుల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ గ్రామ ప్రజల సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తూ ముందుకు సాగుతూ ఇలాంటి గ్రామపంచాయతీకి నిధులు లేకుండా తన సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో నా యొక్క పాత్ర కీలకమని భావిస్తూ అభివృద్ధి పరచడంలో నా యొక్క పాత్ర కీలకం దాన్ని ప్రజల కోసం ఎంతవరకైనా గ్రామ అభివృద్ధి కోసం ముందంజలో ఉంటా ఏ అర్ధరాత్రి అయినా ప్రజల ఇబ్బందులను నా భుజలపై ఎత్తుకొని నాకు సాధ్యమైనంత వరకు ఎక్కువ గ్రామ ప్రజల కోసం సేవ చేయడానికి సంకల్పంతో ముందు నడవడానికి గ్రామ సర్పంచిగా కాదు ప్రజా సేవకుడిగా ముందుకు నడుస్తున్న నాయకుడు రామ్ రెడ్డి

